514) లలిత

ప॥ ఎన్నడు గలుగు మరి యీభాగ్యము। సన్నిధాయ నితనికి శరణనరే॥

చ॥ అదె చంద్రు డుదయించె నచ్యుతుడు జనియించె। అదన గంసునిజన్మ మస్తమించెను।
పొదలిరి దివిజులు పొలసిరి రాక్షసులు। సదర మీశిశువునకు శరణనరే॥

*****************************************************************************************



*****************************************************************************************

చ॥ పాండవులకులము హెచ్చె బాలకృష్ణు డిదె వచ్చె। దండిదుర్యోధనుమూక జల్లన విచ్చె।
దండిగోకులము నిండె ద్రౌపదితపము పండె। దండప్రతాపున కిట్టె శరణనరే॥

చ॥ రేపల్లె పుణ్యము సేసె శ్రీవేంకటేశుడు డాసె। గోపికలమనసుల కొ౦అత వాసె।
కోపులధర్మము దక్కె గోవర్ధనగిరి నిక్కె। చాపలమేటి కితని శరణనరే॥